

వైఎస్సార్ సీపీ ప్రభ తడిక తరలింపునకు ఎడ్లబండి తీసుకొస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో గుర్రంపై బూచేపల్లి శివప్రసాదరెడ్డి

కోలాహలంగా ప్రభ తడిక తరలింపు

చీమకుర్తి: మండలంలోని రామతీర్థం తిరునాళ్లలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న విద్యుత్ ప్రభ తడిక తరలింపు కార్యక్రమాన్ని సోమవారం కోలాహలంగా నిర్వహించారు. ప్రభ తడికను ట్రాలీ వాహనంపై ఉంచి చీమకుర్తిలోని బూచేపల్లి కల్యాణ మండపం వద్ద నుంచి భారీ ఊరేగింపుగా చీమకుర్తి మెయిన్‌రోడ్డు మీదుగా రామతీర్థంలోని గంగమ్మ సన్నిధికి తరలించారు. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ ర్యాలీ ఆద్యంతం ఆకట్టుకుంది. వైఎస్సార్ సీపీ శ్రేణులు కదంతొక్కగా, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.



ర్యాలీలో భారీగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు



ర్యాలీలో అభివాదం చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి



ర్యాలీలో ఆకట్టుకుంటున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యేలు బూచేపల్లి సుబ్బారెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే టీజేఆర్ చిత్రపటాలు



రామతీర్థం చేరిన ప్రభ తడిక

వైఎస్సార్ ఆసరాతో ఆర్థిక ఎదుగుదల



మాట్లాడుతున్న జిల్లా అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి

- జిల్లా అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి
- కొత్తపట్నం మండలంలో రూ.9.19 కోట్ల ఆసరా నగదు పంపిణీ
- అల్లూరులో రూ.92.72.146 చెక్కు అందజేత

అల్లూరు (కొత్తపట్నం): మహిళలు ఆర్థికంగా ఎదగడానికి, స్థిరపడటానికే వైఎస్సార్ ఆసరా నగదును సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేశారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జిల్లా అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి అన్నారు. అల్లూరులోని రాజీవ కళామందిరంలో ఏపీఎం షేక్ రజియా సుల్తాన్ బేగం అధ్యక్షతన సోమవారం వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. ఆసరా పథకం మూడో విడత చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు నిర్వహించిన పాదయాత్రలో డ్వాక్రా గ్రూపుల కష్టాలు చూసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఎన్నికలకు ముందు తీసుకున్న రుణాలన్నీ మాఫీ చేస్తామని చెప్పారని, ఆ మాట ప్రకారం నాలుగు విడతలుగా మాఫీ చేసి మహిళల బ్యాంకు ఖాతాల్లో విడతల వారీగా నగదు జమ చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా కొత్తపట్నం మండలానికి రూ.9,19,08,553 మహిళల బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయన్నారు. ఒక్క అల్లూరు గ్రామానికే 131 గ్రూపులకు రూ.92,72,146 నగదు జమైందన్నారు. అన్ని పథకాలు మహిళల పేరుపై అమలు చేయడం, మహిళల్లో ఆత్మస్థైర్యం తీసుకురావడం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. అందు కోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు సైకం లక్ష్మీశారద మాట్లాడుతూ మహిళలకు సున్నా వడ్డీ, రుణ మాఫీ, వైఎస్సార్ చేయూత వంటి పథకాలు పెట్టి మహిళాభివృద్ధికి సీఎం పెద్ద పీట వేశారని కొనియాడారు. వైఎస్సార్ సీపీ నాయకుడు వీరేపల్లి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 1985 నుంచి అల్లూరు గ్రామానికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవని, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 393 ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించడం జరిగిందని అన్నారు. వాటిని మహిళల పేరు మీదే ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రం విడిపోయి అప్పుల్లో ఉన్నప్పటికీ డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఇచ్చిన మాట ప్రకారం నగదు జమచేయడం అభినందనీయమన్నారు. ఎంపీటీసీ మిట్నసల శాంతారావు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం మాటమీద నిలబడిందా.. వైఎస్సార్ సీపీ మాట మీద నిలబడిందా అనే విషయం ప్రజలే ఆలోచించుకోవాలన్నారు.

అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రూ.92,72,146 చెక్కు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ బాజీ, సర్పంచ్ నంబూరి సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఐపీ రామారావు, సైకం రాంబాబు, వీవోఏలు, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో రఘు నాయకుని బ్రహ్మోత్సవాలు



హంస వాహనంపై ఊరేగుతున్న రఘునాయకస్వామి

నాగులుప్పలపాడు: శ్రీరామనవమిని పురస్కరించుకుని మొదలైన చదలవాడలోని రఘునాయకస్వామి 235వ వార్షిక కల్యాణోత్సవాలు భక్తిశ్రద్ధలతో అట్టహాసంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన ఆదివారం రాత్రి స్వామివారు హంస వాహనంపై గ్రామంలో ఊరేగారు. ఆలయ పండితులు స్వామివారికి వేదమంత్రాల నడుమ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో అనీల్ కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కంభంపాడు వైఎస్సార్ సీపీ ప్రభకు పూజలు



పూజలు చేస్తున్న మారం వెంకారెడ్డి

చీమకుర్తి: కంభంపాడు గ్రామం నుంచి వైఎస్సార్ సీపీ తరఫున మల్లినేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రభ తడికకు ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. ఈ నెల 5న రామతీర్థం గంగ జాతర సందర్భంగా ప్రభ నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో మల్లినేని వెంకటేశ్వర్లు, పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విలేకరికి రూ.50 వేల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న సుబ్బారావు, తదితరులు

చీమకుర్తి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చీమకుర్తికి చెందిన విలేకరి ఎంవీ రమణారావుకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు చేతుల మీదుగా సోమవారం రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. సంతనూతలపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఈ సహాయాన్ని సమకూర్చారు. మానవత్వం చాటిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను ఐవీ సుబ్బారావు అభినందించారు.

మడనూరు వాసికి డాక్టరేట్

ఒంగోలు: కొత్తపట్నం మండలం మడనూరు వాసి అయిన కట్టా రవికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేసింది. నాగార్జున విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యులు డాక్టర్ డి.హసన్ పర్యవేక్షణలో ఏ స్టడీ ఆఫ్ ది రిలేషన్‌షిప్ బిట్వీన్ అకడమిక్ అఛీవ్‌మెంట్, సెల్ఫ్ ఏ స్టీమ్ అండ్ టెస్ట్ యాంగ్జైటీ ఎమాంగ్ సెకండరీ స్కూల్స్ స్టూడెంట్స్ ఆఫ్ ది ప్రకాశం జిల్లా ఆఫ్ ఏపీ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈ డాక్టరేట్ లభించింది.

దివ్యాంగుడి జీవనోపాధికి సాయం

ఒంగోలు అర్బన్: దివ్యాంగుడైన షేక్ నబికి జీవనోపాధి కల్పించేందుకు జెరాక్స్, ప్రింటర్, స్కానర్ పరికరాలను సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్టు అందించింది. ప్రవాస భారతీయుడు చల్లగుంట్ల అశోక్ సహకారంతో రూ.40 వేల విలువైన పరికరాలను స్థానిక కర్నూలు రోడ్డులోని ట్రస్టు కార్యాలయం వద్ద సోమవారం నబికి అందజేశారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, ట్రస్టు సెక్రటరీ సర్దార్‌బాషా, నేరెళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- సబ్ కలెక్టర్ సేథు మాధవన్



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సేథు మాధవన్

మార్కాపురం: శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ సేథు మాధవన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ నెల 5 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే వేలాది మంది భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ నెల 15న రథోత్సవానికి సంబంధించి ఆయా శాఖల అధికారులందరూ ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. చైర్మన్ కేశవరావు, ఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సహకరించాలని కోరారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ నరసింహులు, సీఐ భీమా నాయక్, పట్టణ ఎస్సై శశికుమార్, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా విజయాంజనేయస్వామి తిరునాళ్ల



అలంకరణలో విజయాంజనేయ స్వామి

దొనకొండ: స్థానిక అడ్డరోడ్డులో పాపులమ్మ బావి వద్ద వెలసిన శ్రీ విజయాంజనేయస్వామి తిరునాళ్లను భక్తులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తిరునాళ్ల సందర్భంగా ఆలయం విద్యుత్ దీపాలతో ముస్తాబైంది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకుని ప్రసాదాలు స్వీకరించారు. ఏటా శ్రీరామ నవమి వెళ్లిన 4వ రోజు జరుపుకుంటున్నట్లు ఆలయ ధర్మకర్త శిరిగిరెడ్డి బాలిరెడ్డి తెలిపారు.

పోలీసు కుటుంబానికి చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎస్పీ

ఒంగోలు టౌన్: ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన ఎస్.కె.నజీర్ బాషా భార్య హబీబున్నీసాకు ఇన్సిడెంటల్ చార్జెస్ కింద రూ.25 వేల చెక్కును జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మలికాగర్గ్ సోమవారం అందజేశారు. బాధిత కుటుంబానికి పోలీసు శాఖ అండ ఎప్పుడూ ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అంకిత సురాన, డీపీవో క్లర్క్ అశ్వినిలత తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో 11 మంది గైర్హాజరు

మద్దిపాడు: స్థానిక కడియాల యానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, తెల్లబాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు ఎంఈవో ఎంవీఆర్ ఆంజేయులు తెలిపారు. మద్దిపాడు కేవై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 210 మంది విద్యార్థులకుగానూ 206 మంది హాజరయ్యారు. జూనియర్ కళాశాలలో 128 మందికిగానూ 126 మంది హాజరయ్యారు. తెల్లబాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 151 మందికిగానూ 146 మంది హాజరయ్యారు. మొత్తం 11 మంది పరీక్షలకు గైర్హాజరైనట్లు ఎంఈవో తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రానికి 500 మీటర్ల దూరంలో ఉన్న జెరాక్స్ సెంటర్లు, ఇతర షాపులను మూసివేయించారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడంతో పాటు సిబ్బందికి పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కోటిరెడ్డి మజ్జిగ పంపిణీ చేశారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన మేయర్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు అర్బన్: వేసవి నేపథ్యంలో బాటసారులకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. ఏజే సొల్యూషన్స్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక చర్చి సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం రిబ్బన్ కట్ చేసి మేయర్ ప్రారంభించారు. ప్రజలకు తాగునీరు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియ, ఇతర అసోసియేషన్ నాయకులు పరుచూరి శ్రీనివాసరావు, పఠాన్ కరిముల్లాఖాన్, పైనం సురేంద్రకుమార్, కొల్లం దీపక్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యల నిర్మూలనపై ఎంపీ మాగుంట ప్రశ్న

ఒంగోలు: ఏపీలో వైరల్ హెపటైటిస్/తీవ్ర ఆరోగ్య సమస్యల నిర్మూలనపై ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పార్లమెంట్లో ప్రశ్నించారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సహాయక మంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ సమాధానమిచ్చారు. 2018లో నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాంను ప్రారంభించడం జరిగిందన్నారు. అనారోగ్య సమస్య వైరల్ సంక్రమణ ముఖ్యంగా ద్రవపదార్థాల వల్ల సంభవిస్తుందని తెలిపారు. దీనివల్ల కాలేయం వాపు, కండరాల నొప్పి, జ్వరం, వాంతులు, ఆకలిలేమి, బలహీనత తదితరాల బాధలు కలుగుతాయన్నారు. ఏపీలో ఈ కార్యక్రమం కింద నివారణ, ప్రచారంపై అవగాహన, ఏర్పాట్లు పెంపుదల, రోగ నిర్ధారణను ప్రోత్సహించడం, ఉచిత చికిత్స అందించడం వంటి కీలక వ్యూహాలపై దృష్టి సారించడం జరిగిందని వివరించారు. హెపటైటిస్ బి టీకా మందులు కూడా ఆరోగ్య సంరక్షణ కార్మికులకు అందిస్తున్నామని, దీనికి సంబంధించి గుంటూరులోని ప్రభుత్వ జనరల్ వైద్యశాలలో, విశాఖపట్నంలోని కింగ్ జార్జి జనరల్ వైద్యశాలలో, తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర రామ్ నారాయణ్ ప్రభుత్వ జనరల్ వైద్యశాలలో మోడల్ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. 2019–20లో రూ.72 లక్షలు, 2020–21లో రూ.2 కోట్లు, 2021–22లో రూ.2.93 కోట్లు నిధులివ్వడం జరిగిందని కేంద్రమంత్రి వివరణ ఇచ్చారు.

















పరీక్ష కాలం..!

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కాలం మొదలైంది. సోమవారం పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కావడంతో ఆయా కేంద్రాల వద్ద విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా హడావిడిగా కనిపించారు. ఏడాది నుంచి కష్టపడి చదివిన విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలనే ఉద్దేశంతో వారి తల్లిదండ్రులు సలహాలు, సూచనలు చేశారు. పలుచోట్ల ఆలయాల్లో పూజలు నిర్వహించారు. – సాక్షి, ఒంగోలు







బాధ్యతలు స్వీకరించిన తాలూకా సీఐ



ఒంగోలు టౌన్: ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ సీఐగా నియమితుడైన రాంబాబు సోమవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. పలువురు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.